


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 23-3-2026 పేజీ :12


# రైతు తుడం గణపతి మరణ వాంగ్మూలం ఇచ్చినా ప్రభుత్వం పట్టించుకోలేదు

## కేంద్ర ప్రభుత్వాలకు రైతులపై ఎందుకు ఇంత చిన్నచూపు

## మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 22, (ప్రజా జ్యోతి)

మరణ వాంగ్మూలంతో కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలను రైతు తు డం గణపతి హెచ్చరించి నా, రైతులను పట్టించు కోలేద ని మాజీ మంత్రి జోగు రామ న్న ఆవేదన వ్యక్తం చేశారు. ఉగాది పండగ రోజే తుడం గణ పతి అనే రైతు అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం యావత్ రైతాంగాన్ని తీవ్ర ఆవేదనకు గురిచేసిందని అ న్నారు. ఆదివారం మాజీ మం త్రి జోగు రామన్న ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అర్లీ (బి) గ్రామానికి చేరుకొని గణ పతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రైతు గణపతి మృతి పట్ల జోగు రామన్న తీవ్ర ప్రగాఢ సానుభూతి వ్య క్తం చేసి కుటుంబ సభ్యులను కలిసి వివరాలు అడిగి తెలు సుకున్నారు. ఎల్ల వేళలా బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉం టుందని కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని ధైర్యాన్ని కల్పించారు. గణపతి మరణం రైతన్నలను తీవ్రంగా కలిచి వే సిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జోగు రా మన్న మాట్లాడుతూ కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తూ తుడం గణపతి తన మరణ వాంగ్మూల వీడియోతో హెచ్చ రించి నప్పటికీని ఎంపీ, ఎమ్మె ల్యేలు పట్టించు కోకుండా రై తాంగాన్ని విస్మరించడం తగద న్నారు. రైతులకు గత పదేళ్ల లో రైతులకు రాని కష్టాలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండేళ్ల కే అనేక ఇబ్బందులు రైతుల కు ఎదురైతున్నాయని మాజీ మంత్రి జోగు రామన్న అన్నా రు. అలాగే జైనథ్ లో కొనుగో లు చేసిన వెయ్యి బస్తాలు వా పస్ రావడం రైతులను మరింత కుంగదీస్తుందని, రైతులు ఆవేదనను వెళ్ల గక్కుతున్నార న్నారు. పత్తి లో, కందు లలో మైచర్ నిబంధన తొలగించా లని బిఆర్ఎస్ పార్టీ పలు సా ర్లు డిమాండ్ చేస్తూ రైతుల పక్షాన నిరసన, ధర్నా కార్యక్ర మాలను చేస్తూ వచ్చినా ప్రభు త్వం దున్నపోతు పై వర్షం పడ్డ ట్టు వ్యవహరి స్తుందన్నారు. రై తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా ల ప్రొత్సాహం లేక రైతులకు ఏ పంట వేయా లో తెలియలే ని గందరగోళ పరిస్థితి రైతుల కు నేల కొందన్నారు. రైతులు పండించిన పంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు షరతులు విధించి రైతులను తీవ్రంగా న ష్టపోయేలా చేస్తుందన్నారు. గ త ప్రభుత్వంలో కేసీఆర్ 18 కి స్తులు రైతు బందు భరోసా అందిస్తే, కాంగ్రెస్ పార్టీ కేవలం రెండుసార్లు మాత్రమే ఇచ్చి ఎ గొట్టిందన్నారు. రైతు భరోసా లేదు, రుణమాఫీ లేదు, పం డించిన పంటలను కొనే పరిస్థి తి లేదు, విత్తనాలు, యూ రి యా కొరత, ఎరువులు రైతు కు అందని ద్రాక్షలా మారాయి అన్నారు. తుడం గణపతి ది ఆత్మహత్య కాదని, ప్రభుత్వ హత్యే నని జోగు రామన్న హె చ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ తో పాటు ప్రభుత్వానికి మరణ వాంగ్మూల వీ డియో పై పట్టింపు లేకుండా పూర్తి రై తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండి పడ్డారు. తు డం గణపతి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లవేళలా అం డగా ఉంటుందని, ప్రభుత్వం తరపున నష్టపరిహారం అం దించేంత వరకు బిఆర్ఎస్ పార్టీ వారి కుటుంబం పక్షాన పోరాడు తుందని,అండగా ఉంటుందని అన్నారు. ఈ కా ర్యక్రమంలో నాయకులు ఇజ్జ గిరి నారాయణ, మెట్టు ప్రహ్లా ద్, గంద్రత్ రమేష్, సేవ్వా జగ దీష్, దాసరి రమేష్, కొత్త పెల్లి సంతోష్, స్వామి, పోచ్చన్న, బోద పోచన్న, లచ్చన్న తదిత రులు పాల్గొన్నారు.







# గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాం

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

రైతు ఉత్సవాల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

రైతు భరోసా నిధుల విడుదల

02

# బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

తలమడుగు, మార్చి 22, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా తలమడు గు మండలంలోని ఖజ్జర్ల గ్రా మానికి చెందిన మాహర్ సం ఘం ప్రెసిడెంట్ పాముల రవి, ప్రధానకార్యదర్శి పట్ల ప్రకాష్, సంఘ సభ్యులు పాముల ల క్ష్మన్, గంగాధర్ కైలాష్, విట్ట ల్, శ్రీపత్ తో పాటు 20 మంది మహర్ కులస్తులు, కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. బోథ్ ఎమ్మెల్యే అ నిల్ జాదవ్ నివాసంలో ఆది వారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారికి పార్టీ కండువా కప్పి పా ర్టీలోకి సాధారంగా ఆహ్వా నిం చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ బోథ్ నియోజ కవర్గ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ పాల్గొన్నారు.



# జిల్లాలో గ్యాస్ కొరత లేదు

- పానిక్ బుకింగ్‌లు వద్దు
- డొమెస్టిక్ సిలిండర్ల దుర్వినియోగంపై కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 22, (ప్రజా జ్యోతి)** : ఆదిలాబాద్ జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు తగినంత గ్యాస్ నిల్వలు ఉం డటంతో సరఫరా వ్యవస్థ స జావుగా కొనసాగుతోందని శని వారం ఆయన ఒక ప్ర కటన లో తెలిపారు.గ్యాస్ కొరతపై వ్యాపిస్తున్న పుకార్లను నమ్మ వద్దని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనవసర భయాందో ళనలకు లోనై పానిక్ బుకింగ్ లు చేయడం వల్ల ఇతర విని యోగదారులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని పేర్కొ న్నారు. బుకింగ్ చేసిన విని యోగదారులకు నిర్ణీత గడువులోపు డోర్ డెలివరీ ద్వారా సిలిండర్లు అందజేయబడు తున్నాయని తెలిపారు.గ్యాస్ సిలిండర్ కోసం ఏజెన్సీల వద్ద కు వెళ్లాల్సిన అవసరం లేదని, అవసరమైనప్పుడు మాత్రమే బుకింగ్ చేసుకోవాలని సూ చించారు.అలాగే, ప్రభుత్వం రాయితీ పై గృహ అవసరాల కు అందిస్తున్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్టరీ త్యా నేరమని కలెక్టర్ హెచ్చ రించారు. ఇటువంటి అక్రమా లకు పాల్పడే వారిపై కఠిన చ ర్యలు తప్పవని స్పష్టం చేశా రు. ఇప్పటికే నిబంధనలు ఉ ల్లంఘించిన వారిపై కేసులు న మోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో అక్రమ గ్యాస్ విని యోగాన్ని అరికట్టేందుకు విజిలెన్స్ బృందాలు నిరంత రం తనిఖీలు నిర్వహిస్తు న్నా యని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటా మని తెలిపారు. గ్యాస్ సర ఫరా, డెలివరీలో ఆలస్యం లే దా ఇతర సమస్యలు ఎదురై తే ప్రజలు కలెక్టరేట్ లో ఏర్పా టు చేసిన కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు. ఇందుకోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1939 అందు బాటులో ఉందని తెలిపారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారం ఆధారంగా మాత్రమే స్పందించాలని, జిల్లా యం త్రాంగానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# మహిళల అభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి ద్వారా కృషి

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల, 22, మార్చి ( ప్రజా జ్యోతి ):** రాష్ట్రంలోని మహిళల అభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ఒక్కొక్క కుట్టు మిషన్ 12 వేల రూపాయల విలువతో 360 మంది మైనారిటీ మహిళలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. లబ్ధిదారులకు తగు శిక్షణ ఇప్పించి తదనంతరం పని కల్పించడం జరుగుతుందని, ప్రభుత్వం అందించిన కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని, ఇందిరా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, ఇతర అనేక వ్యాపారాలలో భాగస్వామ్యం కల్పించి అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో సి సి రహదారులు, మురుగు కాలువల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టి ప్రజా ప్రయోజన కరమైన కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని అంగరాజుపల్లిలో 6 లక్షల రూపాయల వ్యయంతో సి సి రహదారుల నిర్మాణం, కుమ్మరికుంటలో 1 కోటి 87 లక్షల రూపాయలతో పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయలతో పనులను చేపట్టడం జరిగిందని, నీటి సమస్య పరిష్కారం దిశగా 45 కోట్ల రూపాయల ప్రాజెక్టు మంజూరు చేసి భవిష్యత్తులో 15 సంవత్సరాల వరకు నీటి సమస్య లేకుండా కృషి చేస్తున్నామని, పర్యాటక రంగ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధి చర్యలలో భాగంగా డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధులను వినియోగించి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల స్వయం ఉపాధికి ప్రోత్సహిస్తూ అవసరమైన తర్ఫీదు అందిస్తుందని తెలిపారు. కుట్టు మిషన్లు పొందిన లబ్ధిదారులకు మున్సిపల్ పరిధిలో తగు శిక్షణ అందించి పని కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అమృత్ పథకం ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్ అందించి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా చెన్నూర్ పట్టణంలోని గర్రె కాలనీ, మార్కెట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంతాలలో 3 నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈ ట్యాంకుల ద్వారా ఇంటింటికి సుద్దమైన త్రాగునీటిని అందించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. మండలంలోని చెరువులు, కుంటలు ఇతర నీటి వనరులను అభివృద్ధి చేసి శుద్ధం చేసిన నీటిని కొరత లేకుండా అందించే దిశగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. చెరువుల సుందరీకరణలో భాగంగా వాకింగ్ ట్రాక్, చెరువుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, చెరువులను శుభ్రం చేయడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంపొందించి నీటి లభ్యత గా కృషి చేస్తున్నామని తెలిపారు.

# సింగరేణి విశ్రాంత కార్మికులకు బడ్జెట్‌లో న్యాయం కాలేదు

మెడికల్ భీమా పెంపు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పై ఊసేలేదు



**మంచిర్యాల, 22,మార్చి (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తాజా బడ్జెట్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు అనేక సంక్షేమ పథకాలు ప్రకటించినప్పటికీ, సింగరేణి విశ్రాంత కార్మికులకు గణనీయమైన ప్రయోజనం కలగలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి 51 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటాలు కలిగిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో సుమారు 40 వేల మంది ఉద్యోగులు, 80 వేల మంది పెన్షనర్లు ఉన్నారు.ఈ పెన్షనర్లలో దాదాపు 20 వేల మంది కేవలం వెయ్యి అంతకన్నా తక్కువ పెన్షన్ పొందుతున్నారు.సింగరేణి ఉద్యోగుల జీతభత్యాలు, సంక్షేమం కంపెనీ భరిస్తుండగా, లాభాల వాటా, బోనస్ వంటి అంశాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులు, మరో 2 లక్షల మందికి చేయూత పెన్షన్లు మంజూరు చేయడం స్వాగతార్హమే అయినప్పటికీ, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల కీలక సమస్యలను పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. గతంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించినట్లుగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల మెడికల్ కార్డు భీమాను 8 లక్షల నుంచి 10 లక్షలకు పెంచుతామని ఇచ్చిన హామీ బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం నిరాశ కలిగించింది. అదేవిధంగా, సింగరేణి ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల కోసం హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి ఎటువంటి బడ్జెట్ కేటాయింపులు చేయకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సింగరేణికి సంబంధించిన ప్రతి అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటున్నప్పటికీ, విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్యం, వసతి వంటి మౌలిక అవసరాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికుల త్యాగాలను గుర్తించి, ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా సౌకర్యం, చేయూత పెన్షన్లు వంటి పథకాలను సింగరేణి మాజీ ఉద్యోగుల కుటుంబాలకు కూడా వర్తింపజేయాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ విజ్ఞప్తి చేశారు.



# కాంగ్రెస్ 6 గ్యారెంటీల వైఫల్యాలపై అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలి

**మంచిర్యాల, 22,మార్చి (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైందని, వాటి అమలుకు ఒత్తిడి తెచ్చేందుకు భారతీయ జనతా పార్టీ చేపట్టనున్న అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పిలుపునిచ్చారు. మంచిర్యాల పట్టణంలోని తాంద్ర పాపారాయుడు ఫంక్షన్ హాల్‌లో గత రెండు రోజులుగా నిర్వహించిన బీజేపీ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ఆధ్వర్యంలో బీజేపీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ ఓదెలు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, రంగ శ్రీశైలం, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, కమలాకర్ రావు, జోగుల శ్రీదేవి, ఆకుల అశోక్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు

# మంచిర్యాలలో బడ్జెట్ ప్రతుల దహనం

**మంచిర్యాల, 22,మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేస్తూ ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు తగిన బడ్జెట్ కేటాయింపులు చేయలేదని నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో బీసీల జనాభా 56 శాతం ఉన్నప్పటికీ, వారి జనాభాకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదన్నారు. మొదటి బడ్జెట్‌లో 20 వేల కోట్లు కేటాయించాల్సిన స్థానంలో కేవలం 9 వేల కోట్లు, రెండో బడ్జెట్‌లో 11 వేల కోట్లు, తాజా బడ్జెట్‌లో 12,511 కోట్లు మాత్రమే కేటాయించడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. ఈ కేటాయింపులు బీసీల ఆర్థిక అభివృద్ధికి సరిపోవని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాలకు ముందే బీసీలకు కనీసం 50 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేసినప్పటికీ, ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్‌పై పునఃసమీక్ష చేసి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ అంశాన్ని బీసీ సమాజంలో విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, వేముల అశోక్, రామగిరి రాజన్న చారి, మహిళా నాయకురాలు పేరం అలేఖ్య, కొట్టే నటేశ్వర్, మంచెర్ల సదానందం, చంద్రగిరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ ట్రస్ట్ సమావేశం

- సిఎంపిఎఫ్ సబ్ కమిటీ నిర్ణయాలు
- బొగ్గు మాజీ ఉద్యోగుల పెన్షనర్లకు ఊరట



**మంచిర్యాల, 22 మార్చి ట ప్రజా జ్యోతి ):** కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) హెడ్‌క్వార్టర్స్, కొల్కత్తాలో నిర్వహించిన సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ ట్రస్ట్ బోర్డ్ 7వ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇదే రోజు జరిగిన సిఎంపిఎఫ్ (కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్) ఇన్వెస్ట్‌మెంట్ సబ్ కమిటీ వర్చువల్ సమావేశంలో ముగ్గు విశ్రాంతి ఉద్యోగులైన పెన్షనర్లకు ఊరట కలిగించే నిర్ణయం వెలువడింది. ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో డైరెక్టర్ (ఫైనాన్స్), సిఐఎల్ మరియు డైరెక్టర్ (హ్యూమన్ రిసోర్సెస్), సిసిఎల్‌లకు సెలవులు మంజూరు చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ రిపోర్ట్‌ను కేపిఎమ్‌జీ అండ్ కో రూపొందించగా, దానిని పరిశీలించి ఆమోదించారు. సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ స్థిరత్వంపై ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. మెడికల్ బిల్లుల సమర్పణలో ఆలస్యం తగ్గించేందుకు ఫార్మాట్‌ను సరళీకరించడంతో పాటు, బిల్లుల ట్రాకింగ్ కోసం ఆన్‌లైన్ పోర్టల్ ఏర్పాటు చేసే ప్రతిపాదనను పరిశీలించాలని తీర్మానించారు. ట్రస్ట్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా డాక్టర్ వినయ్ రంజన్‌ను చైర్మన్‌గా కొనసాగిస్తూ, ముకేష్ అగర్వాల్, కేశవ్ రావు, హెచ్.ఎన్. మిశ్రాలను సభ్యులుగా కొనసాగించారు. ట్రేడ్ యూనియన్ తరపున ఓం కుమార్ సింగ్ (బిఎంఎస్), అశోక్ కుమార్ పాండే (హెచ్ఎంఎస్)లను కొత్త సభ్యులుగా చేర్చగా, అశోక్ చంద్ర యాదవ్ (ఏఐటీయూసీ), వామన్ మను మనోహర్ (సిటియు) కొనసాగుతున్నారు. గౌతమ్ బెనర్జీ మెంబర్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. సమావేశాలకు జీఎం (పిఆర్‌బి), ఈడీ (ఫైనాన్స్)లను ప్రత్యేక ఆహ్వానితులుగా చేర్చాలని నిర్ణయించారు. సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ ట్రస్ట్ బ్యాంక్ ఖాతా నిర్వహణలో ఈడీ (ఫైనాన్స్), జీఎం (పిఆర్‌బి)లకు కూడా అధికారం ఇచ్చి, సంతకదారుల జాబితాను సవరించారు. ఇక, ఇదే రోజు జరిగిన సిఎంపిఎఫ్ ఇన్వెస్ట్‌మెంట్ సబ్ కమిటీ వర్చువల్ సమావేశంలో ట్రేడ్ యూనియన్ తరపున అశీష్ మూర్తి (బిఎంఎస్) మాత్రమే పాల్గొన్నారు. వారి చొరవతో ఎఫ్‌పిఎస్-71 సభ్యుల డిపెండెంట్లకు ఇవ్వబడే నెలసరి పెన్షన్‌ను వెయ్యి నుంచి పెంచే ప్రతిపాదనను సబ్ కమిటీ ఆమోదించింది. ఈ ప్రతిపాదనను తుది ఆమోదం కోసం త్వరలో జరిగే ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో ఉంచనున్నారు. ఈ వర్చువల్ సమావేశానికి విక్రమ్ దేవ్ దత్ (కోల్ సెక్రటరీ), రూపేందర్ బ్రార్ (అడిషనల్ సెక్రటరీ), సిఎంపిఎఫ్ కమిషనర్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, సిఐఎల్ చైర్మన్ హాజరయ్యారు. సమావేశం పూర్తిగా సబ్ కమిటీ స్థాయిలో నిర్వహించబడింది. ఈ నిర్ణయాన్ని సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు చెందిన పులి రాజారెడ్డి (సలహాదారు), రామకాంత్ (ప్రధాన కార్యదర్శి) లు స్వాగతించారు.

# పెన్షన్ కోసం పోరాటం బొగ్గు పెన్షనర్ల గళం జంతర్-మంతర్‌లో మార్మోగనుంది

**మార్చి 30న భారీ ధర్నాకు పిలుపు ఇచ్చిన ఏఐసీపీఏ/ఏఐఏసీఈ కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్**



**మంచిర్యాల, 22,మార్చి ( ప్రజా జ్యోతి ):** జీవితాంతం బొగ్గు రంగానికి సేవలందించిన పెన్షనర్ల హక్కుల సాధన కోసం మరోసారి ఉద్యమ జ్వాలలు రగులుతున్నాయి. పెన్షన్ సవరణ కోసం మార్చి 30, 2026న న్యూఢిల్లీలోని జంతర్-మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్లు అఖిల భారత బొగ్గు పెన్షనర్ల సంఘం (ఏఐసీపీఏ), అఖిల భారత బొగ్గు కార్యనిర్వాహకుల సంఘం (ఏఐఏసీఈ) కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్ ప్రకటించారు. బొగ్గు రంగంలో దశాబ్దాల పాటు కష్టపడి పని చేసిన పెన్షనర్లకు న్యాయం జరగాలని, వారి జీవిత భద్రత కోసం పెన్షన్ సవరణ అత్యవసరమని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు, ప్రస్తుతం పనిచేస్తున్న కార్యనిర్వాహకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. "ఇది కేవలం ధర్నా కాదు మన హక్కుల కోసం పోరాటం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఉద్యమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని, ఫోటోలు, వీడియోల ద్వారా ఉద్యమాన్ని మరింత విస్తృతంగా చాటాలని సూచించారు. వృద్ధాప్యానికి లొంగని సంకల్పంతో ఇంటి వద్ద నుంచే సంఘీభావ ధర్నా వృద్ధాప్యం, అనారోగ్యం లేదా ఇతర కారణాల వల్ల జంతర్-మంతర్‌కు వెళ్లలేని పెన్షనర్లు కూడా ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పి.కె. సింగ్ రాథోర్ పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తమ ఇళ్లలో లేదా సమీప ప్రదేశాల్లో కుటుంబ సభ్యులతో కలిసి కూర్చొని నినాదాలు చేస్తూ సంఘీభావ ధర్నా నిర్వహించాలని సూచించారు. "మన గళం ఎక్కడ నుంచైనా వినిపించాలి మన ఐక్యతే మన బలం" అని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఈ విధంగా స్పందన వ్యక్తమైతే ప్రభుత్వం త్వరితగతిన పెన్షన్ సవరణపై నిర్ణయం తీసుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.






# సాలెగూడలో జల్ జీవన్ మిషన్ జల మహోత్సవం

**ప్రతి ఇంటికి శుద్ధ జలం అందించడం ఆనందకరం: అదనపు కలెక్టర్ డేవిడ్**

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 22 ప్రజా జ్యోతి :** సాలెగూడ గ్రామంలో జల్ జీవన్ మిషన్ కార్యక్రమం భాగంగా జల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ భగీరథ పథకం ద్వారా అందిస్తున్న శుద్ధ జలాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు గతంలో తీవ్రంగా ఉండేవని, మహిళలు దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. అయితే ప్రభుత్వం తీసుకున్న చొరవతో జల్ జీవన్ మిషన్ అమలు కావడంతో, ఇప్పుడు ప్రతి ఇంటికి పైప్‌లైన్ ద్వారా శుద్ధమైన తాగునీరు అందుతున్నదని తెలిపారు. ఈ మార్పు గ్రామ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. అలాగే శుద్ధ జలాన్ని వినియోగించడమే కాకుండా, నీటిని ఆదా చేయడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. నీటి వనరులను సంరక్షించుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు కూడా తాగునీటి కొరత లేకుండా చూడాలని పిలుపునిచ్చారు. గ్రామస్థులు నీటి వృథాను నివారిస్తూ, పరిశుభ్రతను పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన తెలిపారు.

# మందమర్రిలో హనుమాన్ స్వాములకు అన్నప్రసాదం నల్లాల ఓదెలు దంపతుల సేవాభావం.

**మందమర్రి, మర్చి 22(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని పంచముఖి హనుమాన్ దేవాలయంలో ఆదివారం భక్తి పరవశం నెలకొంది. హనుమాన్ మాలధారణ స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్, మాజీ చెన్నూర్ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మాజీ జడ్పీ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి దంపతులు పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారి సేవలను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు దంపతుల సేవా స్ఫూర్తిని కొనియాడారు. అనంతరం నల్లాల ఓదెలు మాట్లాడుతూ, స్వామివారి ఆశీస్సులతో ఆరోగ్యంగా ఉన్నంతకాలం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. భక్తి, సేవా భావం కలిసిన ఈ కార్యక్రమం మందమర్రి పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది



# క్రీడల ద్వారా కార్మికుల మధ్య ఆత్మీయత, స్నేహభావం మరింత బలపడుతుంది



మంచిర్యాల, 22,మార్చి (ప్రజా జ్యోతి): క్రీడల ద్వారా కార్మికుల మధ్య ఆత్మీయత, స్నేహభావం మరింత బలపడుతుందని ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు తెలిపారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఐకే-1ఏ గని కార్మికుల వన్‌డే క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఐకే-1ఏ గని కార్మికులు, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌ను పిట్ కార్యదర్శి ఇ. భీమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జెట్టి శంకర్రావు టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఈ క్రీడలను నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడలు కార్మికులకు ఉత్తేజాన్ని అందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు, విభాగాల నుంచి యువ కార్మిక క్రీడాకారులు పాల్గొనేలా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో బెల్లంపల్లి రీజియన్ నుంచి సింగరేణి స్థాయి వరకు ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను విస్తరించనున్నట్లు వెల్లడించారు. ఈ పోటీల ద్వారా కార్మిక క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి మాత్రమే కాకుండా కోల్ ఇండియా స్థాయి పోటీల్లోనూ రాణించే అవకాశాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. అనంతరం జెట్టి శంకర్రావు స్వయంగా బ్యాటింగ్ చేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. టోర్నమెంట్‌లో ఐకే-1ఏ గని నాలుగు షిఫ్ట్‌లకు చెందిన జట్లు నాకౌట్ పద్ధతిలో పోటీపడ్డాయి. పోటీల నిర్వహణలో ఐఎన్‌టీయూసీ యూత్ విభాగం కన్వీనర్ వి. ప్రవీణ్, ఆర్‌కే-7 పిట్ కార్యదర్శి రౌతు సత్యనారాయణ కీలక పాత్ర పోషించారు.ఈ రోజు జరిగిన పోటీలలో ఏ- రిలే జట్టు విజేతగా, డి- రిలే జట్టు రన్నరప్‌గా నిలిచాయి. విజేతలకు అతిథులు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు ఏ. రవీందర్ రెడ్డి, పిట్ కార్యదర్శి ఇ. భీమయ్య, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి టి. రామకృష్ణ, షిఫ్ట్ పిట్ కార్యదర్శి పి. రవి, బి. మల్లేష్, అశోక్, సహదానందం, బి. సారవణ్, లింగమూర్తి, భూమేష్, శ్రీకాంత్, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'జల్ మహోత్సవం'

**-నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**



దండేపల్లి, మార్చి 22(ప్రజాజ్యోతి ): ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం చెల్కగూడ గ్రామపంచాయతీలో 'జల్ మహోత్సవం' కార్యక్రమాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నీటి పొదుపు, ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.

**ఆరోగ్యానికి 'భగీరథ' నీరే రక్షణ**

కార్యక్రమానికి హాజరైన మిషన్ భగీరథ ఈఈ (ఇంట్రా) వెంకటేశం, ఈఈ (గ్రిడ్) మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లో శుద్ధమైన తాగునీటిని వినియోగించుకోవడం వల్ల రోగాల బారి నుంచి తప్పించుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న మిషన్ భగీరథ నీరు అత్యంత సురక్షితమైనదని, ప్రజలందరూ దీనినే వినియోగించుకోవాలని కోరారు. నీటిని వృథా చేయకుండా సంరక్షించుకోవడం భావితరాలకు మనం ఇచ్చే గొప్ప ఆస్తి అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసాద్, ఎంపీఓ ప్రసాద్, గ్రామ సర్పంచ్ ఆతరం శంకరి, ఉప సర్పంచ్ శంకర్ . వీరితో పాటు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన డీఈఈలు, ఏఈఈలు, పంచాయతీ కార్యదర్శులు,పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం నీటి పొదుపుపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

# గూడెం గుట్టలో 'హనుమాన్' నామస్మరణ

**-హనుమాన్ దీక్షలు స్వీకరించిన 705 మంది స్వాములు**

దండేపల్లి, మార్చి 22(ప్రజాజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గూడెం గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ ఆంజనేయస్వామి సన్నిధి ఆదివారం హనుమాన్ భక్తజనసందోహంతో పోటెత్తింది. హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున మాలధారణ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 705 మంది భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో హనుమాన్ దీక్షలను స్వీకరించారు. జై శ్రీరామ్ అన్న నినాదాలతో గుట్ట ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

**భక్తులకు సకల సౌకర్యాలు**

భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈఓ) ఎస్. శ్రీనివాస్ పర్యవేక్షణలో సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లు, తాగునీరు, ప్రసాద వితరణలో ఎక్కడా అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ.. స్వామివారి కృపతో దీక్షా ధారణ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని విభాగాల సిబ్బందిని సమన్వయం చేసినట్లు తెలిపారు.





# భగత్ సింగ్ 95వ వారోత్సవం: ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ పోస్టర్ విడుదల

ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 22 ప్రజా జ్యోతి : స్వతంత్ర భారత వీరుడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 95వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహిస్తూ పోస్టర్లు విడుదల చేశారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ, జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేయాలని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీలను భర్తీ చేయాలని, గంజాయి డ్రగ్స్ అమ్మకాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గేడం టికానంద్, కోశాధికారి దుర్గం రాజ్ కుమార్, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ ఆప్టోమెట్రీ దినోత్సవం సందర్భంగా అంధత్వ రహిత సమాజం కోసం లయన్ రెడ్డి శ్రీనివాస్ సేవలు



మంచిర్యాల, 22మార్చి ( ప్రజా జ్యోతి): ప్రపంచ ఆప్టోమెట్రీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఈ ప్రాంతానికి చెందిన సీనియర్ ఆప్టోమెట్రిస్ట్ లయన్ రెడ్డి శ్రీనివాస్ (ఎంఎస్సీ) గత తొమ్మిదేళ్లుగా అందిస్తున్న విశిష్ట సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. "మానవ సేవయే మాధవ సేవ" అనే సంకల్పంతో ఆయన చేస్తున్న కృషి వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతోంది.శ్రీ శ్రీ విజన్ ఫౌండేషన్ సహకారంతో, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యుడిగా ఆయన రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో విస్తృతంగా కంటి వైద్య సేవలను అందిస్తున్నారు. వృత్తి రీత్యా సీనియర్ ఆప్టోమెట్రిస్ట్‌గా 9 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన ఆయన, హైదరాబాద్ కేంద్రంగా శ్రీ శ్రీ విజన్ ఫౌండేషన్‌ను స్థాపించి నిరంతర సేవా కార్యక్రమా లను కొనసాగిస్తున్నారు. గత తొమ్మిదేళ్ల సేవా ప్రస్థానంలో ఆయన చేసిన కార్యక్రమాలు ప్రశంసనీయం. వెయ్యికి పైగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి వేలాది మందికి కంటి పరీక్షలు చేశారు. మూడు వేల ఐదు వందలకుపైగా శుక్లాల (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలు నిర్వహించి నిరుపేదలకు చూపు ప్రసాదించారు. అలాగే నాలుగు వేల ఐదు వందలకు పైగా కళ్లజోళ్లను విద్యార్థులు, వృద్ధులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సేవల ద్వారా కంటి చూపు కోల్పోయే ప్రమాదంలో ఉన్న అనేక మందికి కొత్త జీవితం లభించింది.గ్రామీణ ప్రాంతాల్లో దృష్టి లోపం కారణంగా చదువు, ఉపాధి అవకాశాలకు దూరమవు తున్న ప్రజలకు ఆయన సేవలు ఆశాకిరణంగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు కళ్లజోళ్ల పంపిణీ ద్వారా వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నారు. ఈ సందర్భంగా లయన్ రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రపంచ ఆప్టోమెట్రీ దినోత్సవం సందర్భంగా ఈ స్థాయి సేవలు అందించడం నాకు గర్వకారణం అని,గత తొమ్మిదేళ్లుగా వేలాది మంది కళ్లలో వెలుగులు చూడటం నాకు అపారమైన సంతృప్తిని ఇచ్చింది. ఈ సేవా ప్రయాణం లో నన్ను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మారుమూల ప్రాంతాలకు నా సేవలను విస్తరించాలనుకుంటున్నానని ," వివరించారు.

# బిట్సెల్ & జీవీకే బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత జాబ్ మేళ.

**లక్షెట్టిపేట్ మార్చ్ 22(ప్రజాజ్యోతి):** పట్టణంలోని ఎస్.ఆర్.ఆర్ గార్డెన్స్ లో ఆదివారం రోజున బిట్సెల్ & జీవీకే బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత జాబ్ మేళను నిర్వహించారు. ఈ ఉచిత జాబ్ మేళకు యాభై కి పైగా ప్రముఖ కంపెనీలు వచ్చాయి. జిల్లాలోని ఏడు వందల పైగా నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా జీవికే ఎడ్యుకేట్ సంస్థ నిర్వాహకులు విద్యాకుమార్, ప్రవీణ్ సిద్ధు, ప్రభాకర్ చౌటి హాజరై ఆయన మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఉచిత జాబ్ మేళను నిర్వహించిన బిట్సెల్ సంస్థ సిఈఓ దుంపల సన్నీకి అభినందనలు తెలియచేస్తున్నాం అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగాల సాధనకై నేటి యువత అన్నింటిలో తమ నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. డాక్టర్ సురేష్ , చెట్ల రమేష్, దుంపల రంజిత్ కుమార్, బొప్పు సుమన్, వెంకటేష్ మాట్లాడుతూ.. పేదరికం అనేది ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి అడ్డు కాదన్నారు. యువత తమ ఆలోచన విధానాలను మార్చుకుంటూ తమ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే



విధంగా సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ జాబ్ మేళలో పాల్గొన్న యువతకు మంచిర్యాల, కరీంనగర్, హైదరాబాద్ నందు ప్రముఖ కంపెనీలలో రెండు వందల అరవై ఎనిమిది మంది యువత ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఉద్యోగాలు సాధించిన నిరుద్యోగులకు ఆయా కంపెనీల నుండి అలాట్మెంట్ ఆర్డర్ కాపీలు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో జాబ్ మేళా బిట్సెల్ కంపెనీ నిర్వాహకులు అడ్లూరి మధుకర్, అవునూరి పెన్సిల్, పెరక రాహుల్, చందు, దీపక్, మహేష్, సాగర్, నగేష్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంకెల గారడీ బడ్జెట్ తో అభివృద్ధి ఎలా చేస్తారు

**లక్షెట్టిపేట, మార్చి 22(ప్రజాజ్యోతి):** అంకెల గారడీ బడ్జెట్ తో అభివృద్ధి ఎలా చేస్తారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్ రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఐబీ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మూడో బడ్జెట్ లో ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొండిచేయి ఇచ్చిందన్నారు. అంకెల గారడితో ఆదాయం లేనప్పటికీ, పొంతన లేని కేటాయింపులే సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని మండిపడ్డారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా బీఆర్ఎస్ అప్పుల వలననే రాష్ట్రం దివాళా తీసిందని మాట్లాడటం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. మా ప్రభుత్వ హయాంలో తొమ్మిదేళ్లలో రూ.2.80 లక్షల కోట్ల అప్పు ఉంటే ఇప్పుడు కేవలం రెండున్నర ఏండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ. 3.75 లక్షల కోట్లు అని వివరించారు. తాము అప్పు చేసినప్పటికీ, అభివృద్ధి పనులు చేసి సంపదను పెంచినట్లు తెలిపారు. అసెంబ్లీ, కాళేశ్వరం, కలెక్టరేట్స్ సహా ఎన్నో నిర్మాణాలు చేసినట్లు వెల్లడించారు. రైతు భరోసా, పెంచిన పెన్షన్స్, తులం బంగారం, నిరుద్యోగులకు జాబ్స్ ఏమయ్యాయని ప్రశ్నించారు? రైతులకు ఎరువులు, మహిళలకు రుణాలు, ప్రసవనంతరం ఆసుపత్రి కిట్, ఎస్సీలకు సబ్సిడీ లోన్లు, పంటల కొనుగోలు, వడ్ల బోనస్, గురుకుల పాఠశాలల నిర్వహణ అనేవి ప్రభుత్వ అసమర్థతను చూపిస్తున్నాయన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో ఆదాయం పెరిగితే ఇప్పుడు కాంగ్రెస్



హయాంలో 2 శాతం ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు? ఫుట్ బాల్ ఆటలు, అందాల పోటీలు మినహాయించి ప్రభుత్వం పేదలకు ఏం చేస్తోందని విమర్శించారు. పోలీసులను కూడా తమ స్వంత కార్యకర్తల్లాగా కాంగ్రెస్ నాయకులు ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. ప్రజా పాలన కంటే పార్టీ కార్యకర్తల పాలనగా కాంగ్రెస్ ప్రభుత్వం మారిందని విమర్శించారు. రోడ్డు వెడల్పు మాస్టర్ ప్లాన్ ప్రకారమే జరగాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పట్టణంలోని రోడ్డు వెడల్పు పనులు మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ ప్రకారమే జరగాలని, దీంట్లో అధికార, ప్రతి పక్ష పార్టీలనే పక్షపాతం లేకుండా అందరికీ సమన్యాయం జరగాలన్నదే బీఆర్ఎస్ వైఖరి అని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ డీసీఎమ్మెస్ చైర్మన్లు తిప్పని లింగయ్య, కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ సొల్లు సురేష్, నాయకులు మారిశెట్టి సుమన్, తిరుపతి, చిప్పకుర్తి నారాయణ, షేక్ చాంద్, గరిసె రవీందర్, దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమానికి చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ కాంగ్రెస్ నేతల నివాళి

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 22 ప్రజా జ్యోతి :** ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ అజ్మీరా గోవింద్ నాయక్ హఠాన్మరణం సందర్భంగా, ఆదివారం కుమురం భీం కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు, ఆసిఫాబాద్ మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, కుమురంభీం జిల్లా ఆర్టీఏ మెంబర్ లావుడ్య రమేష్ లింగాపూర్‌లోని గోవింద్ నాయక్ స్వగ్రామానికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తరువాత, వారు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేతలు, పేద



ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం గోవింద్ నాయక్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.



# వర్కర్ల పెండింగ్ వేతనాలపై రౌండ్ టేబుల్ సమావేశం

**హాస్టల్స్ వర్కర్ల వేతనాలు 7 నెలల పెండింగ్ సిఐటియు వెంటనే చెల్లింపును డిమాండ్**

**ఆసిఫాబాద్ టౌన్ , 22 మార్చి ప్రజా జ్యోతి :** తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలల హాస్టల్స్ డైలీవేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్ల వేతనాలు గత ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల క్రిష్ణమాచారి చెప్పారు. వేసవి సెలవుల ముందు వేతనాలను వెంటనే చెల్లించాలని, జిల్లా వ్యాప్తంగా హెడ్మాస్టర్లు, వార్డెన్లకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. మునుపటి సమ్మె సమయంలో చెల్లించలేని వేతనాల విషయంలో గిరిజన శాఖ మంత్రి ఇచ్చిన హామీని కూడా వెంటనే నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు టేకం ప్రభాకర్, అరిగెలకోటయ్య, కమల, మరపరాంబాయి, దిలీప్ జ్యోతి, నాగేశ్వరి, సంతోష్, శంకర్, లత పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జన్నారం,మార్చ్22(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం రోజున జన్నారం మండల కేంద్రంలో గల ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి తరగతి గదులు, వంటశాల, భోజనశాల, నిత్యావసర సరుకుల నిల్వలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, హాజరు పట్టికలు, వసతి గదులు, పరిసరాల పరిశుభ్రత పరిశీలించారు.ఆశ్రమ పాఠశాలలోని చెత్త చెదరాన్ని చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా పోషక విలువలతో కూడిన మెనూ అమలు చేయడం జరుగుతుందని, శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రావు,ఇంచార్జి తహశీల్దార్ రామ్మోహన్,ఆర్.ఐ గంగ రాజు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివరాం, కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్రీరాముల శ్రీవాని ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గూడెంలో ఆధ్యాత్మిక శోభ..

- పోచమ్మ తల్లికి భక్తుల బోనాలు

-శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా ఘనంగా ఊరేగింపు

దండేపల్లి, మార్చి 22,(ప్రజాజ్యోతి ): మండలంలోని గూడెం గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం గ్రామంలో భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవం నిర్వహించారు. హనుమాన్ భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గ్రామ దేవత పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు.

**ఘనంగా ఊరేగింపు**

ముందుగా స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తులు బోనాలను సిద్ధం చేసుకున్నారు. అక్కడి నుంచి మంగళవాయిద్యాలు, భజనల నడుమ బోనాలను నెత్తిన



ఎత్తుకుని ఊరేగింపుగా పోచమ్మ తల్లి దేవాలయానికి చేరుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా భక్తుల రాకతో కోలాహలంగా మారింది. దేవాలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారి చుట్టూ ప్రదక్షిణలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పోచమ్మ తల్లికి నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల కళ్యాణానికి ముందు గ్రామ దేవత ఆశీస్సులు తీసుకోవడం ఇక్కడి ఆచారమని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్షాపరులు, మహిళలు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రహదారి పై శిథిలాలతో వాహనదారుల ఇక్కట్లు

మంచిర్యాలరూరల్ మార్చి22(ప్రజాజ్యోతి): మంచిర్యాల నగరంలో నాలాలపై ఏర్పడిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తూ నగరపాలక సంస్థ మేయర్ ధర్ని మధుకర్ ఆధ్వర్యంలో అధికారులు చేపడుతున్న చర్యలు ప్రజలకు మేలు చేసే దిశగా కొనసాగుతున్నాయి.వర్షాకాలంలో నగరంలో నీరు నిల్వ ఉండకుండా,కాలువలు స్వేచ్ఛగా ప్రవహించేలా చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. నాలాలపై నిర్మించిన అక్రమ షెడ్లు,గోడలు, చిన్న దుకాణాలు,ఇతర నిర్మాణాలను తొల గిస్తూ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈచర్యలతో భవిష్యత్తులో వరద ముప్పు తగ్గే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కానీ ఈ తొలగింపు కార్యక్రమాలు జరుగుతున్న సమయంలో కొంతమేరకు ప్రజలకు, ముఖ్యంగా వాహనదారులకు ఇబ్బం దులు ఎదురవుతున్నాయి. నాలాలపై ఉన్న నిర్మాణాలను కూల్చివేసిన తరువాత అక్కడే మిగిలిన శిథిలాలు, రాళ్లు, ఇసుక,మట్టి రోడ్లపై పేరుకుపోవడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది.ముఖ్యంగా సన్నని వీధుల్లో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా కనిపిస్తోంది.వాహనాలు సరిగ్గా వెళ్లలేక ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి.కొన్ని చోట్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.ఇంకా కొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కూడా ఒకేసారి కొనసాగుతున్న కారణంగా పరిస్థితి మరింత క్లిష్టంగా



మారుతోంది.డ్రైనేజీ విస్తరణ,రోడ్డు మరమ్మతులు,కాలువల శుభ్రపరిచే పనులు ఒకేసారి జరుగుతుండటంతో తాత్కాలికంగా రాకపోకలు నిలిచిపోతున్న పరిస్థితి ఏర్పడుతుంది. ఈనేపథ్యంలో ప్రజలు కొంత అసౌకర్యానికి గురవుతున్నప్పటికీ, పనులు పూర్తయితే నగరానికి శాశ్వత ప్రయోజనం కలుగుతుందని భావిస్తున్నారు.నాలాలపై అక్రమ నిర్మాణాలను తొలగించిన వెంటనే అక్కడ మిగిలిన శకలాలను త్వరితగతిన తొలగించాలని వాహనదారులు, స్థానిక ప్రజలు నగరపాలక సంస్థను కోరుతున్నారు.అలాగే పనులు జరుగుతున్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం,ట్రాఫిక్ మళ్లింపు చర్యలు తీసుకోవడం, తాత్కాలిక మార్గాలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకుంటే ప్రజలకు ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని సూచిస్తున్నారు.మొత్తంగా నగర అభివృద్ధి కోసం చేపడుతున్న ఈ కార్యక్రమాలు ప్రశంసనీయమైనవే అయినప్పటికీ, పనుల అమలులో ప్రజల సౌకర్యాన్ని కూడా దృష్టిలో ఉంచుకుని నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి,శకలాలను తొలగించి,రోడ్లను సక్రమంగా పునరుద్ధరిస్తే నగరంలో రాకపోకలు సులభతరం కావడంతో పాటు ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఆసిఫాబాద్‌లో భగత్ సింగ్ స్ఫూర్తితో పోటీలు నిర్వహణ

ఆసిఫాబాద్ టౌన్ మార్చి 22 ప్రజా జ్యోతి: షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి వారోత్సవాల సందర్భంగా కొమురం భీమ్ జిల్లాలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ, చెస్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆసిఫాబాద్‌లోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి బాలుర వసతి గృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో "స్వాతంత్ర పోరాటంలో భగత్ సింగ్ పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడిసెల కార్తీక్ మాట్లాడుతూ, యువత భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకుని పోరాట పటిమ, అభ్యుదయ భావాలను అలవరుచుకోవాలని సూచించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరుల చరిత్రను ప్రతి విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, దేశ భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం టికానంద్, కోశాధికారి దుర్గం రాజ్‌కుమార్, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు





# మందమర్రి చెరువులో మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధికి శ్రీకారం.

మందమర్రి, మార్చి 22(ప్రజాజ్యోతి ): పట్టణ సౌందర్యాన్ని పెంపొందించేందుకు మందమర్రి మున్సిపాలిటీ కీలక ముందడుగు వేసింది.ఊరు మందమర్రి చెరువు పరిధిలో మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులకు రాష్ట్ర మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. భారత్ అమృత్ పథకం కింద రూ.2.31 కోట్ల వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ పాల్గొన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా చెరువు పరిసరాలను అందంగా తీర్చిదిద్దడంతో పాటు వాకింగ్ ట్రాక్‌లు, వ్యాయామం, విశ్రాంతి కోసం ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు.ప్రజలకు ఉదయం, సాయంత్రం వేళల్లో ఆహ్లాదకర వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఇంజనీర్లు, స్థానిక నాయకులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, మెప్మా ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హనుమత్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 2న విశేష పూజలు




మంచిర్యాల, 22,మార్చి (ప్రజా జ్యోతి): శ్రీ హనుమత్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 2న మంచిర్యాల పట్టణంలో ఉన్న శ్రీ విశ్వనాథ స్వామి దేవస్థానంలో విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ పండితులు గోపాల్ శర్మ తెలిపారు. దేవాదాయ శాఖ సహకారంతో శ్రీ రామనవమి సమితి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. స్వస్తి శ్రీ పరాభ నామ సంవత్సరం చైత్ర పౌర్ణమి సందర్భంగా ఏప్రిల్ 2, 2026 గురువారం రోజున జరిగే ఈ పవిత్ర కార్యక్రమంలో శ్రీ ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం ఉదయం 6 గంటలకు గణపతి పూజతో ప్రారంభమై, ఉదయం 7 గంటలకు పంచామృతాభిషేకం, చందన లేపనం, నాగవల్లి (తమలపాకులు)తో అర్చనలు జరుగుతాయని అనంతరం హారతులు, తీర్థప్రసాద వినియోగం, అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో కొలువై ఉన్న దక్షిణామూర్తి స్వరూపుడైన ఆంజనేయ స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించనున్నట్లు పండితులు తెలిపారు. హనుమంతుడు భక్తి, బలం, ధైర్యానికి ప్రతీకగా నిలిచిన మహావీరుడని, శ్రీరాముడిపై అపార భక్తి కలిగిన ఆంజనేయ స్వామి అనుగ్రహం లభిస్తే భక్తుల జీవితాల్లోని అడ్డంకులు తొలగిపోతాయని విశ్వాసం ఉందన్నారు. అలాగే స్వామివారి చందన బొట్టు ధరించడం ద్వారా సర్వ వ్యాధులు, గ్రహదోషాల వల్ల కలిగే బాధల నుంచి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. హనుమత్ జయంతి సందర్భంగా నిర్వహించే పూజల్లో పాల్గొనడం ద్వారా ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు లభిస్తాయని గోపాల్ శర్మ తెలిపారు.

## పెంబి హరిహర ఆలయ ఉత్సవాల్లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే :వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్( పెంబి) మార్చ్ 22 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ నియోజకవర్గం లోని గిరిజన మండల కేంద్రమైన పెంబి లో గల పరిహార ఆలయ ఉత్సవాల్లో ఆదివారం మధ్యాహ్నం శాసనసభ్యుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడమ బొజ్జుపటేల్ పాల్గొన్నారు శనివారం నుండి ప్రారంభమైన ఈ ఉత్సవాలకు వేద పండితులు చక్రపాణి నరసింహ్ మూర్తి ఆలయ అర్చకులు సంయుక్తంగా ఆలయ కమిటీ సభ్యులచే ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి హరిహర క్షేత్ర స్వాముల ఆశీర్వాదాలు అందించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ ధర్మకర్తలు సల్ల పెద్ద రామేశ్వర్ రెడ్డి గన్నారపు సురేష్ ఆమెడ కిషన్ తదితర సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హరిహరులైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర శివ పార్వతుల కరుణాకటాక్షాలతో నియోజకవర్గం శాంతి సౌభాగ్యాలతో మెలగాలని ఈ సందర్భంగా అన్నారు ఆలయ అభివృద్ధి



కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పెంబి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మల్లేపల్లి సత్యనారాయణ స్వామి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు స్వప్నల్ రెడ్డి దేవేందర్ రెడ్డి పుప్పాల శంకర్ గుడిసె రమేష్ యాదవ్ ఖానాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొనికేని దయాకర్ తో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఖానాపూర్ చేరిన ఆదివాసుల పాదయాత్ర

**16 గ్రామాలకు రహదారులు లేక ఇక్కట్లు**

**నేడు కలెక్టర్ ను కలవనున్న అడవి బిడ్డలు**

**సిపిఐ(ఎం)ఆధ్వర్యంలో మూడు రోజులుగా మండుటెండల్లో నడక**



**ఖానాపూర్ మార్చ్ 22 (ప్రజాజ్యోతి):** 16 గ్రామాల ఆదివాసులకు రహదారులు లేక ఎవరు పట్టించుకునే దాఖలాలు కానరాక సిపిఐ (ఎం )పార్టీ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా పెంబి గిరిజన మండలం నుండి పాదయాత్ర ఆదివాసి అడవి బిడ్డలు సాగించారు ఆదివారం ఉదయం తొర్లపాడు మీదుగా ఖానాపూర్ పట్టణం చేరుకున్నా రు సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ ను కలిసి తమ సమస్యల్ని వినతించనున్నట్లు ఆదివాసులు తెలిపారు పట్టణం చేరుకొని ఎన్టీఆర్ చౌరస్తా మీదుగా నిర్మల్ కు తిరిగి కాలినడకన తరలి వెళ్లారు పెంబి మండలంలోని యాపలగూడెం గ్రామం నుంచి నిర్మల్ జిల్లా కేంద్రం వరకు 75 కిలోమీటర్ల దూరంలో 3 రోజుల పాటు సాగే సీపీఐ(ఎం) పాదయాత్ర ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఉడుత. రావీశీదర్ మాట్లాడుతూ ప్రాంత అభివృద్ధి కోసం పలు ముఖ్యమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు దోత్తి, కడెం వాగులపై వెంటనే వంతెనలు నిర్మించి 16 గ్రామాల గిరిజన రహదారి సౌకర్యం కల్పించాలని అన్నారు పెంబి మండల ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్‌ను కేటాయించాలని ఆదివాసి గ్రామాలకు శుద్ధమైన మంచినీటి సౌకర్యం కల్పిస్తూ బోర్లు ఏర్పాటు చేయాలని పసుపుల వాగుపై బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసారు పెంబి మిదుగా సిరి చల్మా వరకు రహదారి నిర్మించాలన్నారు మరో సిపిఐ నేత బొమ్మెనసురేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ఖానాపూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి ఇంటి గ్రేటర్ స్కూల్‌ను ప్రారంభించాలన్నారు ఖానాపూర్ పట్టణ 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని అన్నారు

**ఖానాపూర్ పట్టణంలో రోడ్లను విస్తరించాలి**

పోడు సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని,ఖానాపూర్ టౌన్ లో రోడ్డుపై అమ్ముకుంటున్న చిరు వ్యాపారులకు సమీకృత మార్కెట్ నిర్మాణం ఏర్పాట్లు చేయాలి, అల్లంపెల్లి గంగాపూర్, బ్రిడ్జ్ నిర్మించి రహదారి, రైతులకు రుణమాఫీ పూర్తి చేయాలని ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించి, ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గౌతమ్ కృష్ణ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,దుర్గ నూతన కుమార్, తొడసం.శంభు , జిల్లా కమిటీ సభ్యురాలు, కామాక్షి, నాగేలి.నరసయ్య, పశువుద్దిన్, ఆదివాసి గ్రామాల లీడర్స్ నిర్మల, ఉమ్మెనా ఉపసర్పంచ్, టేకం ధర్మరాజు, కోసగుట్టు గ్రామ ఉపసర్పంచ్, కొమురె. పగ్గు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డాకూర్ తిరుపతి, గిరిజన సంఘ జిల్లా అధ్యక్షులు విజయ్, విశాఖ జిల్లా ఎస్ఎఫ్ఐ కన్వీనర్ దిగంబర్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ మార్కెట్ చైర్మన్ కడార్ల గంగా నరసయ్య

**50 సంవత్సరాల పెళ్లిరోజులో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**ఖానాపూర్ మార్చి 22 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కదర్ల గంగా నరసయ్య దంపతుల 50 సంవత్సరాల పెళ్లి రోజు సందర్భంగా జరిగిన జెకె ఫంక్షన్ హాల్ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వేడమ బొజ్జ పటేల్ పాల్గొని దంపతుల ఆశీస్సులు తీసుకున్నారు అనంతరం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు అంకం రాజేందర్ రాజుర సత్యం కౌన్సిలర్ నిమ్మల రమేష్ మండల పార్టీ అధ్యక్షులు దొనికేని దయానంద్. జంగిల్ శంకర్ స్వప్నిల్ రెడ్డి జొన్నరపు శంకర్ మధిర సత్యనారాయణ రాజు నాయక్ మేదరి రాజేశ్వర్ నేత శ్యామ్ శక్తి శ్యాంసుందర్ శ్రీపాద శేషాద్రి చింతపండు రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాం

**మంచిర్యాల, 22, మార్చి (ప్రజా జ్యోతి):** ‘ప్రజా పాలనలో రైతు ఉత్సవాలు’ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి , ఇతర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రైతులకు ముఖ్యమైన ‘రైతు భరోసా’ నిధులను విడుదల చేశారు. అనంతరం నర్మెట్టలో ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి, రిఫైనరీ మరియు ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ,రాష్ట్రం అప్పుల్లో ఉన్నా సరే రైతు సంక్షేమమే పరమావధిగా 21 వేల కోట్ల రుణమాఫీని అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిదని తెలిపారు. సన్న వడ్ల సాగుకు 10 వేల కోట్ల మద్దతు అందిస్తూ అన్నదాతకు అండగా నిలుస్తోందన్నారు. సమస్య ఏదైనా పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం,వ్యవసాయాభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని తెలిపారు. సభను విజయవంతంగా చేసినందుకు రైతులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ చింతపురి లక్ష్మీ





**మార్చి22, ప్రజాజ్యోతి:సిర్పూర్ (టి)నియోజకవర్గ స్థాయి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ మండలం కోయవాగు గ్రామ సర్పంచ్ చింతపురి లక్ష్మీ,మాజీ ఉప సర్పంచులు అదే రాజు, మాజీ కో ఆప్షన్ సభ్యులు చౌటుభాయ్ వార్డు సభ్యులు నేడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్సీ దండే విట్టల్ స్వాగతించి కాంగ్రెస్ పార్టీ ఖండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కలగాలన్న గ్రామ అభివృద్ధి చెందాలన్నా కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమవుతుందని ఆయన అన్నారు త్వరలోనే సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధిపరిచే బాధ్యత తనదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులను కంటికి రెప్పలా పాడుకుంటామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురే శ్యామ్ రావు,నాయకులు జావిద్,రాజు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు



# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ కునేరు భూమన్న



**సారంగాపూర్, మర్చి 21,ప్రజా జ్యోతి:** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మండల కేంద్ర ప్రజలకు యువ నాయకులు సర్పంచ్ కూనేరు భూమన్న హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ఆత్మశుద్ధి, సేవాభావం పెంపొందించేదని, సమాజంలో సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తుందని, రంజాన్ పండుగ ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని, ఉపవాస దీక్షలు, ప్రార్థనల ద్వారా ఆత్మశుద్ధి, సేవాభావం పెంపొందించే మహత్తరమైన పర్వదినమని పేర్కొన్నారు. ఈద్ పండుగ సమాజంలో సోదరభావం, ఐక్యత, పరస్పర గౌరవాన్ని పెంపొందించే పండుగగా నిలుస్తుందని ఆయన అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, రంజాన్ పండుగ అందరి జీవితాల్లో శాంతి, ఆనందం తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ అయిర కృష్ణ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ హైమద్,వార్డ్ సభ్యులు ముస్లిం సోదరులు ఉన్నారు.

# సెలవులు ప్రకటించడంపై అంతర్యమేమిటి

- అసాధారణ సెలవులు అంటూ ప్రకటించిన ఐఐటీ యూనివర్సిటీ యజమాన్యం
- విద్యార్థుల ఆందోళన కరణమా అంటూ అనుమానాలు
- అయోమయంలో విద్యార్థులు తల్లిదండ్రులు



**బాసర మార్చి 22( ప్రజా జ్యోతి):** బాసర ఐఐటీ యూనివర్సిటీలో పీయు సీ 1 ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు అధికారులు అసాధారణ సెలవులు అంటూ ప్రకటన జారీ చేశారు విద్యార్థులు క్యాంపస్ ని వదిలి ఇంటికి వెళ్లి పోవాలంటూ ఉత్తర్వులు జారీ చేశారు దీంతో యూనివర్సిటీలో అసాధారణ సెలవులపై అసలు ఆంతర్యం ఏమిటి అని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు ఒకపక్క విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న సెలవులు ప్రకటించడం ఏంటని అధికార తీరుపై విద్యార్థులు తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు త్రిబుల్ ఐటీ యూనివర్సిటీలో తేజస్విని మృతి పై యూనివర్సిటీ క్యాంపస్ లో ఆందోళన నిర్వహిస్తున్న నేపథ్యంలో విద్యార్థిని తల్లిదండ్రులు ఆందోళన చేయడం మానవాక్కులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు విద్యార్థులకు సెలవులు ప్రకటించారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి దీంతో యూనివర్సిటీలో గందరగోళ వాతావరణం నెలకొంది

# గేట్ ఫలితాల్లో మెరిసిన సంజయ్‌కు ఘన సన్మానం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మర్చి 22, ( ప్రజాజ్యోతి ):** నిర్మల్ మండలంలోని కొత్త పోచంపాడ్ గ్రామానికి చెందిన (శ్రీనగర్) చింతల సంగీతరవీందర్ దంపతుల కుమారుడు చింతల సంజయ్ ఇటీవల వెల్లడైన ఆల్ ఇండియా గేట్ సివిల్ ఇంజనీరింగ్ ఫలితాల్లో 432 స్కోర్ సాధించి ప్రతిభ కనబరిచాడు. ఈ విజయంతో కుటుంబ సభ్యులు, బంధువులు, కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం శ్రీనగర్‌లోని ఆయన నివాసంలో రవీందర్ మిత్రులు సంజయ్‌ను శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంజయ్ కృషి, పట్టుదల, నియమం విజయానికి కారణమని పలువురు అభినందించారు. గ్రామ యువతకు ఆయన ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. సంజయ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకతతోనే ఈ ఫలితం సాధ్యమైందని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత చదువులు అభ్యసించి దేశానికి ఉపయోగపడే ఇంజనీర్‌గా ఎదగాలని తన లక్ష్యమని చెప్పారు. గుమ్ముల అశోక్, తాటికొండ స్వామి, మిత్రులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

# అడెల్లి పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి పోటెత్తిన జనం

**సారంగాపూర్, మర్చి 22,ప్రజా జ్యోతి :** మండలంలోని అడెల్లి శ్రీ మహా పోచమ్మ ఆలయంలో ఆదివారం భక్తులతో సందడిగా మారింది. వివిధ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మండలంలో వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ ఆలయానికి ఆదివారం భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. ఉదయం నుంచే భక్తులు ఆలయ కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించి, అమ్మవారి దర్శనం కోసం క్యూలైన్లలో నిలబడ్డారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు, మహారాష్ట్రలోని నాందేడ్, నాక్ పూర్,వంటి ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక వాహనాల్లో వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని, తమ మొక్కులను సమర్పించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ చైర్మన్ సింగం భోజగౌడ, ఈఓ భూమయ్య తగిన ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. అమ్మవారిపై ఉన్న భక్తి విశ్వాసాల కారణంగా భక్తుల తాకిడి పెరిగినట్లు ఆలయ అధికారులు తెలిపారు.





# ఎమ్మెల్యే ను సన్మానించిన బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థులు

**బాసర మార్చ్ 21 (ప్రజా జ్యోతి) :** అసెంబ్లీ లో బాసర ట్రిపుల్ ఐటి సమస్యలపై ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మాట్లాడినందుకు ట్రిపుల్ ఐటి విద్యార్థులు శాలువా తో సన్మానించారు. శనివారం భైంసా లోని ఎమ్మెల్యే నివాసం లో వారు కలిశారు. అసెంబ్లీ సాక్షిగా తమ సమస్యలను విన్నవించి, ప్రభుత్వ దృష్టికి తెచ్చినందుకు వారు ధన్యవాదములు తెలిపారు.. ట్రిపుల్ ఐటి అభివృద్ధికి, తమ సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే సేవలను ఎప్పటికి గుర్తించుకుంటామ్మన్నారు. విద్య అభివృద్ధికి పాటు పడుతూ పేద విద్యార్థుల సంక్షేమానికి పాటు పడుతున్న అయన తమకు ఎల్లవేళలా అండగా ఉండాలని ఆకాంక్షించారు..

# కిర్గుల్ ( కె )రామమందిర నిర్మాణానికి 25 లక్షల నిధుల మంజూరు



**బాసర మార్చి 21 (ప్రజా జ్యోతి):** బాసర మండలం లోని కిర్గుల్ కె గ్రామం లో రామమందిర నిర్మాణానికి 25 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే రామరావ్ పటేల్ తెలియజేశారు. శనివారం అయన నివాసం లో గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు కలవడం తో ప్రొసీడింగ్ కాపీ ని అందజేశారు. దశల వారిగా గ్రామ అభివృద్ధి కి పాటు పడతానని అన్నారు. కార్యక్రమం లో సర్పంచ్ సురేష్, గ్రామ అభివృద్ధి కమిటి అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రవి, సభ్యులు, బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీగా అగ్గు రమేష్

**నేరడిగొండ, మార్చి 21 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నేరడిగొండ మండల పరిధిలోని కుమారి గ్రామానికి చెందిన అగ్గు రమేష్ యాదవ్ కి కీలక బాధ్యతలు దక్కాయి. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు అగ్గు రమేష్ ను ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీగా నియమించారు. ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి గుర్తింపు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ కి, మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాబూరావు కి, అదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డికి అగ్గు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.



# రైతులు తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవద్దు



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 22, (ప్రజా జ్యోతి):** అకాల వర్షాలు తో రైతులు పంటలను నష్టపోవడం, పంటలకు గిట్టుబాటు ధరలు రాకపోవడం వల్ల ఎలాంటి తీవ్ర మైన నిర్ణయాలు తీసుకోవద్దని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.జిల్లాలో సోయాబీన్ కొనుగోళ్లకు సంబంధించి రైతులకు చెల్లింపులు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యల వంటి తీవ్రమైన నిర్ణయాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పంటల సాగు లేదా ఇతర సమస్యలపై వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ), వ్యవసాయ అధికారులు (ఏఓ)లను సంప్రదించి తగిన సలహాలు పొందాలని సూచించారు. మానసిక ఒత్తిడితో బాధ పడుతున్న రైతులు, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వం అందిస్తున్న టెలీ- మానస్ హెల్ప్‌లైన్ 14416 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ నంబర్‌కు కాల్ చేసి నిపుణులైన కౌన్సిలర్ల ద్వారా ఉచిత సలహాలు పొందవచ్చని తెలిపారు. గ్రామ స్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ ఎంలు ఈ సేవలపై అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు.ఇటీవల ఆదిలాబాద్ గ్రామీణ మండలం అర్లి (బి) గ్రామానికి చెందిన రైతు తుడుంగణపతి ఆత్మ హత్య ఘటనపై స్పందించిన కలెక్టర్,గత నవంబర్ 18, 2025 న గణపతి తీసుకువచ్చిన సోయా బీన్‌లో తేమ శాతం ఎక్కువగా ఉండటంతో ఆరబెట్టి మళ్లీ తీసుకు రావాలని అధికారులు సూచించినట్లు తెలిపారు. అనంతరం పట్టి నంబర్ 25ఖ133ఐ2324 ద్వారా 40 క్వింటాళ్ల సోయాబీన్‌ను రూ. 2,13,120లకు కొనుగోలు చేసినట్లు వివరించారు. అదేవిధంగా, కుటుంబ సభ్యుల పేర్లపై 27 క్వింటాళ్లు (రూ. 1,43,856), 14 క్వింటాళ్లు (రూ. 74,592) కొనుగోలు చేసి, మొత్తం 81 క్వింటాళ్ల సోయాబీన్‌కు సంబంధించిన మొత్తం చెల్లింపులు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా చర్యలు ప్రారంభించామని తెలిపారు. త్రీ- మెన్ కమిటీ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి విచారణ జరిపించి, నివేదిక ఆధారంగా నిబంధనల ప్రకారం పరిహారం అందేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు.

# పేదల ఆరోగ్యంకు భరోసా సిఎంఆర్ఎఫ్

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**లబ్ధి దారులకు ఆర్థిక సహాయం చెక్కులు పంపిణీ**



**నేరడిగొండ, మార్చి 22, (ప్రజా జ్యోతి):** పేదల ఆరోగ్యానికి సీ ఎం ఆర్ ఎఫ్ ఒక భరోసా అని, దానిని సద్వినియోగం చేసుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్పష్టం చేశారు.బోథ్ నియోజక వర్గంలోని పలు గ్రామాలకు చెందిన 76 మంది లబ్ధిదారులకు రూ 25 లక్షల 66 వేల రూపాయల విలువ గల ఆర్థిక సహాయం చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం బోథ్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపద కాలంలో ప్రజలకు ఒక వరం అని అన్నారు. బోథ్ నియోజక వర్గంలో ఇంకా ఎవరైనా ప్రయివేటు హాస్పిటల్ లో డబ్బులు పెట్టి చూపెట్టుకున్న వారు ఉంటే హాస్పిటల్ ఒరిజినల్ బిల్లులు, పేషెంట్ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, ఫొటో,తీస్కొని వస్తే వారికి ప్రభుత్వం నుంచి సిఎం ఆర్ ఎఫ్ ఆర్థిక సహాయం నిధులు అందే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజక వర్గం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. మెట్టిపల్లి వెంకట్ రెడ్డి (పిప్పల్ కోటి గ్రామం) కి 2 లక్షల 25 వేలు, పన్నాల శశివర్ధన్ రెడ్డి (కొరటి గ్రామం)కి 1 లక్షల 75 వేలు, చాట్ల శామల (బజార్ హత్నూర్ )కి 95 వేలు, వివిధ గ్రామాల లబ్ధిదారులు అందరికి కలిపి 25 లక్షల 66 వేల రూపాయల విలువ గల ఆర్థిక చెక్కులను పంపిణీ చేశారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**ఎమ్మెల్యే కి వినతి పత్రం సమర్పించిన సర్పంచ్ వినేష్**

**నేరడిగొండ, మార్చి 22 ( ప్రజా జ్యోతి):** మండలం బొరిగాం గ్రామ పంచాయతీ పరిధిలోని సేవాదాస్‌నగర్ గ్రామంలో నివసిస్తున్న నిరుపేదలకు తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు ఆదివారం వినతి పత్రం సమర్పించారు. బొరిగాం సర్పంచ్ రాథోడ్ వినేష్ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు ఎమ్మెల్యేను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సేవాదాస్‌నగర్‌లో అనేక నిరుపేద కుటుంబాలు సొంత ఇళ్లు లేక పూరి గుడిసెల్లో, అద్దె ఇళ్లలో కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన నివాసం లేక వర్షాకాలంలో తడిసిముద్దవుతూ, ఎండాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతూ చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు నరకయాతన అనుభవిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సేవాదాస్‌నగర్ నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలి. గ్రామంలో ఇళ్లు లేని అర్హులైన లబ్ధిదారుల సమగ్ర జాబితాను ఎమ్మెల్యేకు అందజేశారు. సొంత ఇల్లు కల్పించి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. సర్పంచ్ విన్నపంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తానని, ఇళ్ల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, గ్రామ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.





# అగ్నిప్రమాదంలో పశువుల పాక దగ్ధం

**నేరడిగొండ మార్చి 22 (ప్రజా జ్యోతి):** మండలంలోని గ్రామాల్లో తర్నం (కే) గ్రామంలో ఆదివారం ఉదయం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గూడా రాజేందర్ రెడ్డి అనే రైతుకు చెందిన పశువుల పాక అగ్నికి ఆహుతైంది. బాధితుడు రాజేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం సుమారు 7:30 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ఉదయం నిద్రలేచి చూసేసరికి పశువుల పాక మంటల్లో చిక్కుకుని పూర్తిగా దగ్ధమైంది. విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగిలి షార్ట్ సర్క్యూట్ కావడమే ఈ ప్రమాదానికి కారణమని బాధితుడు భావిస్తున్నాడు. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అర్పడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో పాకలోని గడ్డి వాముతో పాటు, 30 స్ప్రిన్లర్ పైపులు ఇతర సామగ్రి కూడా అగ్నికి ఆహుతయ్యాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అదుపు చేసే లోపే తీవ్ర నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నారు. మండల రెవెన్యూ సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకొని నష్టాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు.

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్"

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 22, (ప్రజా జ్యోతి)ూ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇచ్చిందని అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పేద విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు రూ.5,000 కోట్లు కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు. రేషన్ కార్డు గల ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత భీమా పథకం రాష్ట్రానికి గర్వకారణమని దీనివల్ల ప్రతి పేద కుటుంబం లబ్ధి పొందుతుందని ఆయన తెలిపారు. ఏటీసీ కేంద్రాల్లో చదువుకుని ఐటీఐ విద్యార్థులను ప్రోత్సహించేందుకు నెలకు రూ.2,000 స్టైఫండ్ అందించనున్నట్లు తెలిపారు. ఏటీసీ సెంటర్ల లో టాటా సంస్థతో సహకారంతో ఆదిలాబాద్, ఉట్నూర్ ఐటీఐ కళాశాల విద్యార్థులు స్వయం ఉపాధి పొందేలా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు.అదేవిధంగా, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఆదిలాబాద్ జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం హర్షణీయమని పేర్కొన్నారు. సాత్నాల ప్రాజెక్ట్ ఒక కోటి రూపాయలు, మత్తడి వాగు ప్రాజెక్ట్ కి 4.62 కోట్లు ముఖ్యంగా సి ఆర్ ఆర్ చనాక-కొరాట బ్యారేజ్ పనుల కోసం రూ.177.54 కోట్లు కేటాయించగా, అందులో రూ.90 కోట్లు భూసేకరణకు, రూ.87 కోట్లు అదనపు నిర్మాణాలకు కేటాయించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 50, 000 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. మొత్తం గా, తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సంక్షేమం, ప్రజా అభివృద్ధిని రెండు కళ్లుగా చూస్తూ ఆదిలాబాద్ జిల్లాకు అదనపు నిధులు కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.